శ్రీ

శ్రీమతే రామానుజాయ నమః.

నిత్యానుసంధానము.

రెండవ భాగము.

తొండరడిప్పొడియాళ్వార్లు ఆనతిచ్చిన

వేదార్థసారమైన

తిరుప్పళ్లియెఴుచ్చి.

దీనికి

పూర్వాచార్యులు ఆనతిచ్చిన వ్యాఖ్యానమునకు తగిన

ప్రతిపద, తాత్పర్య, విశేషార్థమున్ను, సంస్కృతప్రతికృతిశ్లోకములున్ను.

విద్వాంసులైన

చెన్నపురి వెస్లియన్ మిషన్ కాలేజ్ తెనుగు పండితులగు

శ్రీమాన్, పి. వరదాచార్యులవల్లనున్ను,

కోలారు సంస్కృతపాఠశాలాధ్యక్షులగు

ప్రతివాదిభయంకరం, శ్రీమాన్, వేంకటాచార్యులవల్లనున్ను

పరిశోధింపంబడి,

కోలారు, హైస్కూలు హెడ్ మాస్టరు,

మండయం. బి. శ్రీనివాసయ్యంగార్, ఎమ్. ఏ.

వారివలన

చెన్నపట్టణము:

ఊ. పుష్పరథశెట్టి అండు కంపెనీవారియొక్క

కలారత్నాకర ముద్రాక్షరశాలయందు

ముద్రింపింపఁబడినది.

1898.

వెల అణాలు-3.

శ్రీ

శ్రీమతేరామానుజాయనమః.

నిత్యానుసన్ధానము.

రెండవభాగము.

తొండరడిప్పొడియాళ్వార్లు ఆనతిచ్చిన

వేదార్థసారమైన

తిరుప్పళ్లియెళుచ్చి.

వీటికి

పూర్వాచార్యులు ఆనతిచ్చిన వ్యాఖ్యానమునకు తగిన

ప్రతిపద, తాత్పర్య, విశేషార్థమున్ను, సంస్కృతప్రతికృతిశ్లోకములున్ను

విద్వాంసులైన

చెన్నపురి వెస్లియన్ మిషన్ కాలేజ్ తెనుగు పండితులగు

శ్రీమాన్, పి. వరదాచార్యులవల్లనున్ను,

కోలారు సంస్కృతపాఠశాలాధ్యక్షులగు

ప్రతివాదిభయంకరం, శ్రీమాన్, వేంకటాచార్యులవల్లనున్ను

పరిశోధింపంబడి,

కోలారు, హైస్కూలు హెడ్ మాస్టరు,

మండయం. బి. శ్రీనివాసయ్యంగార్, ఎమ్. ఏ.

వారివలన

చెన్నపట్టణము:

ఊ. పుష్పరథశెట్టి అండు కంపెనీవారియొక్క

కలారత్నాకర మను ముద్రాక్షర శాలయందు

ముద్రింపింపఁబడియె.

1898.

వెల అ॥-3.

తొండరడిప్పొడి యాళ్వార్లవారి ప్రభావంబు.

దక్షిణదేశంబున అధికసంపత్సమృద్ధిని జెంది ప్రసిద్ధికెక్కిన (తిరుక్కుడన్దై) అను పేరుగల కుంభఘోణమునకు పశ్చిమదిక్కున రెండుక్రోసుల దూరముననుండు శ్రీమణ్డంగుడియని పేరుగల పట్టణంబున శ్రీతొణ్డరడిప్పొడియాళ్వార్లవారు కలి-౨౮౯ సంవత్సరముల పిదప ప్రభవసంవత్సర ధనుర్మాసమున కృష్ణపక్షచతుర్దశి మంగళవారము జ్యేష్ఠానక్షత్రమందు వైజయంతీవనమాలాంశ సంభూతులై బ్రాహ్మణకులమందు అవతరించిరి. వీరికి నామకరణము విప్రనారాయణులని; వీరు జ్ఞానభక్తి వైరాగ్యసంపన్నులై యుండిరి. వీరికి చౌళోపనయనాదికర్మములు సాంగముగ తత్తత్కాలములయందు క్రమముగజేరిగినందున వేదశాస్త్రములను క్రమముగపఠించి వానిలో పండితులైనందున తద్దేశమందు ప్రచారముగొనియుండు ద్రావిడభాషలో మిక్కిలివైదుష్యమునుపొందియుండిరి; క్రమముగా వీరు గృహస్థాశ్రమమును అంగీకరించియు జితేంద్రియులై విశేషజ్ఞానభక్తి వైరాగ్య సంపన్నులై యుండిరి.

వీరు ఒకకాలవిశేషమందు శ్రీరంగక్షేత్రమునందు విజయముచేసియుండగా అచ్చట ఆదిశేషునిపై బవ్వళించియుండు ఆశ్రితరక్షణదీక్షితుఁడైన శ్రీరంగనాథుని అవిచ్ఛిన్నభక్తితో సేవించుచుండగ స్వామివారు సంపూర్ణ కటాక్షముచే వీరిని వీక్షించి అత్యుత్తమ భక్తి సంపత్తు వీరికిదొరకునట్లు అనుగ్రహించిరి. తరువాత ఈవిప్రనారాయణులు ఆమహాక్షేత్రమందే వాసముచేసుకొని యుండవలయునని కుతూహలముచే అచ్చోటనే వసించుచు స్వామివారికి తిరుమాలిక కైంకర్యముఁ జేయవలయునని తలంచి కావేరీతీరమున తిరునందవనమని ఒక పుష్పతోటను స్వాంతముగఁ జేసుకొని ప్రతిదినమందును శ్రీరంగనాథునకు తులసీపుష్పమాలికలనుకట్టి సమర్పణఁజేయుచు కేవల భక్తివైరాగ్యపరులై వర్తించుచుండిరి.

కొన్నిదినములుగడచినపిదప ఒకానొకనాఁడు వీరు తోటలో తులసిచెట్లకు నీరుపోయుచు పాదిత్రవ్వుచుండఁగా దేవదేవియని పేరుగల గణికాస్త్రీ తనభగినితోడ ఆదేశపుదొరయగు చోళరాజసభకు వెడలి గీతనర్తనములచే ఆరాజును మెప్పించి వానిచేసన్మానముబొంది వెనుకదిరిగి తనగ్రామమునకుబోవుచు త్రోవనున్న ఈతోటనుజూచి మార్గాయాస పరిహారార్థముగ వీరితోటలో కొంతసేపుకూర్చుందమని తలంచి తోటలోప్రవేశించి ఒకప్రదేశమునగూర్చుండ ఆళ్వార్లు ఏరితట్టుదిరిగిజూడక తమకైంకర్యమునందేయుండుటను వీరిరువరుచూచి ఆశ్చర్యపడుచుండిరి; అట్టిసమయమున ఈదేవదేవి అక్క తనచెల్లెనుజూచి “ఓ దేవదేవి! నీవుబహుచమత్కారిణివి గద! నీవిభ్రమవిలాసవీక్షణములచే మహారాజాధిరాజులనుకూడ వశముజేసుకొనియెదవుగద! అది ఎక్కువకాదు, ఇట్టి వైరాగ్యసంపన్నులగువారిని నీవగలాడితనపు ఒయ్యారములచే వశముచేసు

కొనినయెడల నిన్ను నేనుమెచ్చెద, నీయింట ఆఱుమాసంబులు సేవకావృత్తినుందును. నీచేత ఆకార్యముకానియెడల నేను జేసినప్రతిజ్ఞచొప్పున నీవునాకు వశవర్తినైయుండవలయు" అని పంతెము వేసుకొనిరి. అందుకు దేవదేవి ఆలాగే కానిమ్మని ఒప్పుకొని "అక్కా నీవు ఊరికి వెడలుము, కొన్నిదినములలో నేనువీరినివశముఁజేసుకొని నాయింటికి పిలుచుకొనిరానియెడల నీవుచెప్పిన చొప్పున ప్రతిజ్ఞ చెల్లించెదను" అని చెప్పఁగా ఆమె ఊరికి వెడలెను. ఈ దేవదేవి తానుధరించియున్న దివ్యపీతాంబరమును, దివ్యాభరణములనుతీసివైచి తెల్లనివలువగట్టుకొని తిరుమణి తిరుచూర్ణములను ధరించి శుద్ధవిరక్తురాలివలె వేషాంతరధారియై ఈవిప్రనారాయణుల సమీపమునకువచ్చి వీరికి నమస్కరించి అంజలిబద్ధురాలై నిలవఁగా, వీరు "నీ వెవ్వతె, ఎందువచ్చితివి" అని ప్రశ్న చేయఁగా, దేవదేవి. "ఓస్వామి నేను మహాపాపిష్ఠురాలను, దేవరవారికి సేవకురాలై తమపాదసేవచేయునీతురాలు కావలయునని తలంపుచే సన్నిధిఁజేరినాను; అనాథురాలైనదానిని కటాక్షించినయెడల నేను కృతకృత్యురాలగుదును" అని అత్యంతవినయపూర్వకముగ ప్రార్థించి దండప్రణామంబుఁజేసి కంటియందునీరుదెచ్చుకొని తలవంచుకొని నేటిదినంబున నాపాతకరాశి నశించెను. నాజన్మంబు సార్థకంబయ్యె, మహానుభావులు దొరకియున్నారుగదా! ఇక నాకుసాటి ఎవ్వరు! అని మృదుమధురవచనములతో వారిచెవిసోకునటుల పలికెను. విప్రనారాయణులు దీనికపటవచనములను నిజమనితలంచి ఇట్టి పరితాపమునుజెందిన ఈ ఆత్మ కడతేఱుట భగవన్ముఖోల్లాసమేకదా! యని తలంచి "ఓదాసీ ఆలాగు నీ అభిమతముండినయెడల ఈతులసీతోటలో కైంకర్యముఁజేయుచుండుము, భగవత్కటాక్షముగలుగుట ఎక్కువకాదు" అని ఆనతివ్వఁగా తోడనే ఈ దేవదేవి తులసిచెట్లకు నీరుపోయుట పాదులుచేయుట మొదలైనపనులనొనర్చి అప్పుడప్పుడు అలకఁజెందినప్పుడు భగవన్నామస్మరణ జేయుచు ఈలాగు శీతవాతాతపక్షుత్పిపాసలను సహించుకొని కొంతకాలముకడచినతరువాత ఒకానొకనాఁడు సంధ్యాకాలమున వర్షము ప్రారంభమై క్రమక్రమముగ విశేషవర్షముకురియఁగా, ఈ విప్రనారాయణులు పర్ణశాలలో ప్రవేశించి కూర్చుండియుండఁగ దేవదేవి ఆపర్ణశాల ముందుభాగమున ఆమహావర్షములోతడిసి చలిచే శరీరకంపమును జెందియుండఁగా విప్రనారాయణులు వీక్షించి మహావర్షముచే ఈప్రాణి మిక్కిలి తొందరపడుచున్నదేయని భూతదయచే పర్ణశాలలోపలరమ్మని ఆనతివ్వగ మహాభయమును జెందినదానివలె నటించి "దాసురాలు దేవరవారిసమీపమునందుకూర్చుండ యోగ్యురాలగునా" యనిపలుకుచు మెల్లమెల్లగ ప్రవేశించి ఆ సంకుచితమైన పర్ణశాలలో ఒకమూలఁగూర్చుండి తడిగుడ్డనుతీసివైచి మఱియొకగుడ్డనుకట్టుకొని మెల్లగమాటలాడసాగెను. "స్వామి దేవరవారికి ఈనందవనకైంకర్యమువల్ల శరీరము ఎంత ఆయాసముజెందియున్నదో! ఆజ్ఞ ఇచ్చినయెడల ఈపాపిష్ఠహస్తములచే దేవరవారిపాదములను ఒత్తుదును" అనిచెప్పఁగా విప్రనారాయణులు కావచ్చునని ఒప్పి పాదములచాచేగా తన హస్తములచే పాదముల ఒత్తుచు క్రమక్రమముగ వీరిని వశపఱచుకొని విషయభోగములయందు అత్యాసక్తులుగఁజేసి రెండుమూడుదినములు ఆనందన వనమందేయుండి తరువాత తన ఇంటికి వెడలఁగా విప్రనారాయణులును తోటకైంకర్యమును విడిచి దేవదేవి వెంటవెడలి దానిగృహము జేరిరి. దేవదేవి తన అక్కనుజూచి "ఓ అక్కా!

చూడుము వైరాగ్యగుణనిధియగు విప్రనారాయణుని తెచ్చితిని" అని చెప్పఁగా ఆపె ఆశ్చర్యపడి తన ప్రతిజ్ఞా ప్రకారముగ తన చెల్లెలకు దాసీవృత్తిచేయుచుండెను; దేవదేవి కొన్నిరోజులకు విప్రనారాయణులను ఇంటినుండి తఱిమెను; అలాగున ఆమె తన్ను తఱుముగొట్టినను వీరు దాని వాకిటనుండు తిన్నెమీద ముసుకు వేసుకొని పండుకొనియుండిరి. "ఆహా! స్త్రీవ్యామోహంబెట్టిది!" ఈలాగు పండుకొనియున్న విప్రనారాయణుల దురవస్థను సాక్షాల్లోకమాతయగు లక్ష్మీ వీక్షించి ఆర్ద్రహృదయురాలై లోకనాయకుఁడైన శ్రీమన్నారాయణుని దర్శించి "ఓ స్వామీ దేవరవారికి పుష్పమాలా కైంకర్యము జేయుచుండిన ఈ భక్తుని దురవస్థ తొలగించి కృపఁజేయఁవలదా" అని వినయముతో ప్రార్థింపఁగా స్వామివారు "విప్రనారాయణుని కోరికను నేటిదినము నెఱవేర్చి తదనంతరము జ్ఞానోదయము కలుగఁజేయుదును" అని తలంచి తమ సన్నిధిలోనుండు స్వర్ణమయమగు అర్ఘ్యపాత్రను తీసుకొని వచ్చి వృద్ధబ్రాహ్మణరూపముతో దేవదేవి వాకిట నిలచి "ఓ దేవదేవి" అని పిలవగ ఆపె వచ్చి తలుపుతీయగ "విప్రనారాయణులు ఈ పాత్రను నీకు ఇవ్వమని జెప్పిరి" అని యివ్వగ దేవదేవి ఆ బంగారుపాత్రను తీసుకొని మిక్కిలి సంతోషించి విప్రనారాయణుల దగ్గఱకు వచ్చి ఓ స్వామీ! "ఇంటిలోపలికి దయఁజేయుడీ" అని చెప్పఁగ వీరు జాగ్రతగ లేచి మహోత్సాహముతో దానిగృహము ప్రవేశించి నాటిదినము రాత్రి సుఖముగ కాలము గడపిరి.

ఆ రెండవనాడు ప్రాతఃకాలమున సుప్రభాత సేవాకాలమందు శ్రీరంగనాథుని సన్నిధిలో స్వర్ణమయ అర్ఘ్యపాత్ర లేనందున దేవస్థానపు విచారణకర్తలు విచారణచేసి నిచుళాపురాధీశునకు తెలియజేయఁగ ఆ రాజు విచారణఁజేయుచుండు సమయమున క్రమముగా దేవదేవి ఇంటనున్నదియని వర్తమానము తెలియగ ఆపెను రప్పించి అడుగఁగా ఆపె విప్రనారాయణుఁడు ఇచ్చెనని చెప్పెను. విప్రనారాయణుని పిలపించి విచారణచేయఁగా ఆ సంగతి నాకు తెలియదని చెప్పినను రాజు వారిమాటను వినక ఆ దేవదేవిని విప్రనారాయణుని ఇరువురిని చెఱనుంచె నాజ్ఞాపించెను. ఈలాగు రెండుమూడు రోజులు కడవఁగ ఒకానొకనాడు రాత్రి శ్రీరంగనాథులు నిచుళాధీశుని స్వప్నమందు దయచేసి "విప్రనారాయణునిపై యించుకయును తప్పులేదు ఇతని ప్రారబ్ధకర్మము ఇంతకే తొలగిపోనిమ్ము" అని తలంచి నేనే ఈ బంగారు అర్ఘ్యపాత్రను తీసుకొని వచ్చి ఇచ్చితిని. అందువల్ల వీరిమీద దోషము లేదు విడచిపెట్టుమని ఉత్తరవుచేయఁగా అదే ప్రకారము ఆ రాజు రెండవదినమందు ప్రాతఃకాలమున భక్తాఙ్ఘ్రిరేణులను పిలుపించి కారాగృహనిర్బంధమును తొలగించెను.

తదనంతరము ఈ విప్రనారాయణులకు సంపూర్ణజ్ఞానోదయము కలుగఁగా, తమయొక్క పూర్వ దుశ్చర్యను గురించి "మాదరార్క్కయల్ కణ్ణెన్నుం వలైయుట్పట్టుఉన్దువేనై" (స్త్రీల చేపలవంటి కన్నుల వలలఁ జిక్కి త్రోవగానలేని నన్ను) అని పలువిధములుగ పరితపించుచుండిరి; ఇందువల్ల వీరికి జ్ఞానభక్తి వైరాగ్యాధిక్యములు దృఢముగ నిలకడజెంది,

పాశురము॥ * ఊరిలేన్ కాణియిల్లై ఉఱవుమత్తొరువరిల్లై
పారినిన్పాదమూలం పత్తిలేన్పరమమూర్తీ
కారొళివణ్ణనే కణ్ణనే కదఱుకిన్ఱేన్
ఆరుళర్ కళైకణమ్మా అరఙ్గమా నగరుళానే. తిరు. పా. ౨౯॥

అని వీరు ఎల్లకాలమందును స్వామినేస్తుతించుచుకొని తదేకధ్యానపరులై తమయొక్క పూర్వకైంకర్యమును ఎడతెగక చేయుచు ౪౫ పాశురములుగల "తిరుమాలై" యని పేరుగల ప్రబంధమును ముందుచెప్పబోయెడు ౧౦ పాశురములుగల "తిరుప్పళ్ళియెழுచ్చి" యని తిరునామముగల శ్రీరంగరాజప్రబోధకీ గ్రంథమునురచించి లోకమును ఉజ్జీవింపఁజేసిరి. సమస్తవిధ మహాపాతకములకును భగవద్భక్తులయొక్క పాదధూళిసేవనమే ఆత్యంతిక ప్రాయశ్చిత్తమని తెలిసియున్న ఈ మహానుభావులు ఈ అర్థమును అందఱకును తెలియునట్లుగా విప్రనారాయణులని పేరుగలతమకు "తొణ్డరడిప్పొడి" "భక్తాంఘ్రిరేణు" "భక్తులపాదధూళి" అని తిరునామమును వహించి భగవద్భాగవతులగోష్ఠిలో కాలక్షేపము చేయుచుండిరి.

ఈచరిత్రయందు తొండరడిప్పొడి యాళ్వార్లవారికి ఒకదాసీసంసర్గంబున ఆకస్మికముగ ప్రాప్తమైన మహద్విపత్తును సూచించియున్నదిగదా! ముక్తసమస్తసంగులయ్యు, పరమ వైరాగ్య సంపన్నులయ్యు, వివిక్తప్రదేశవాసులయ్యు, భగవత్కైంకర్యైకపరులయ్యు ఉండినను వీరికే స్త్రీసంసర్గము ఈలాటి మహద్విపత్తు కలుగజేసెనని చెప్పుటచే, ప్రాకృతులైన జనులకు ఇక నెంత చెడుగు కలుగజేయుననునది చెప్పదరమా! ఈవిషయమై శ్రీమద్భాగవతశ్లోకము వాచకుల జ్ఞాపకార్థము ఉదహరింపఁబడుచున్నది.

శ్లో: సంగంత్యజేతమిథునవ్రతినాంముముక్షుః
సర్వాత్మనానవిసృజేద్బహిరింద్రియాణి।
ఏకశ్చరన్రహసిచిత్తమనంత ఈశే
యుఞ్జీతతద్వ్రతిషుసాధుషుచేత్ప్రసంగః।
స్కంధము - ౯, అ - ౬. శ్లో - ౫౧.

* ఓ పరాత్పరుడైన శ్రీరంగనాథ నెమ్మదిగవసించుటకు స్వంతమైన ఊరులేదు, మఱియు ఏవిధమైన భూస్థితియునులేదు, దాసునకు కష్టకాలమందు సహాయముచేయునట్టి బంధువులుగాని మిత్రులుగాని ఎవ్వరునులేరు, పరలోకసాధనమైన నీదివ్యపాదములయందు, నాకుభక్తియునులేదు గనుక, ఆర్తత్రాణపరాయణుఁడైన ఆశ్రితసులభుఁడైన ఓ రంగనాథ! నిర్గతికుఁడై మొఱపెట్టుచున్నాను. దేవరవారుతప్ప అనాథుఁడైనదాసుని రక్షించుటకు వేఱెవ్వరుగలరు?

అ వ త ర ణి క.

ఈ నిత్యానుసంధానపు రెండవ భాగమైన "తిరుప్పళ్ళియెళ్ళుచ్చి" యనుదానిని రచించినవారు తొండరడిప్పొడియాళ్వార్ వారుగద. "తిరుప్పళ్ళియెళ్ళుచ్చి" యన దివ్యపర్యఙ్కమునుండి మేలుకొలుపు నది; దీనికి సంస్కృతంబున "ప్రాబోధకీసూక్తి" యని ప్రతినామంబు; పరమభాగవతులయిన ఈ యాళ్వార్లవారు ఈ గ్రంథపు పది పాశురంబులను (పద్యములను) శ్రీరంగక్షేత్రమున కధిపతియైన శ్రీరంగనాథస్వామి ఎదుట అనుసన్ధానముజేసి అక్కడ విజయముజేసియుండు స్వామిని సాక్షాత్ శ్రీవైకుంఠపు పరమపదనాథుఁడైన శ్రీపరవాసుదేవుఁడనియే భావించి ఆ జగదీశ్వరుని ఈ పదిపాశురముల నుద్బోధచేయుదురు.

ఇచ్చట ప్రసక్తమైన మూడువిషయములనుగూర్చి ఇంచుక ముందు చర్చ చేయ నవకాశంబయ్యెడిని. అవి ఏమన

౧. మానుషజన్మంబున బుట్టిన చేతనులు ఇప్పుడు ఆత్మానాత్మ విచారముజేసి తత్వార్థముదెలియ నవశ్యకమా?

౨. శ్రీరంగక్షేత్రమందు అర్చావతారంబుగ విజయముజేసియుండు శ్రీరంగనాథస్వామిని అప్రాకృత వైకుంఠాధిపతియైన సాక్షాత్ పరవాసుదేవుఁడే యని భావించేదగునా?

౩. జగదీశ్వరుని చేతనుఁడు ఉద్బోధజేయుట నన నేమి?

అనాదిగ తోడనే వచ్చియుండు కర్మఫలానుసారముగ చేతనులకు ప్రాప్తమగు అనేకజన్మములందు పశుపక్షి మృగాది జంగమస్థావర జన్మంబులుగాక మానుష

జన్మప్రాప్తియు అపూర్వంబై యున్నది. దానియందును తత్వజ్ఞానావహమై య్యు కాఁబట్టియే శాశ్వతఫలప్రదమయ్యు, ఉండు పురుషార్థసిద్ధిదారకు మనుష్య జన్మంబు మఱియు దుర్లభంబు. ఈ యర్థంబే శ్రీమద్భాగవతమందును (స్కం-౭, అ-౬, శ్లో-౬.) భగవద్గీతయందును (అ-౭, శ్లో-౩.) క్రమంబుగ గానవచ్చు.

౧ దుర్లభంమానుషంజన్మతదప్యధ్రువమర్థదం।
తతో౽యతేతకుశలః క్షేమాయభవమాశ్రితః॥
౨ మనుష్యాణాంసహస్రేషుకశ్చిద్యతతిసిద్ధయే।
యతతామపిసిద్ధానాంకశ్చిన్మాంవేత్తితత్వతః॥ *

* ౧ చేతనునకు మనుష్యజన్మముదొరకునది అపూర్వంబు; (తత్వజ్ఞానమూలకముగ) అది శాశ్వత పురుషార్థప్రదమగుట మఱియు సంశయంబు; గనుక బుద్ధిమంతులు ఈజన్మముదొరకియుండునపుడే తమశ్రేయస్సునకుగాను ప్రయత్నించేవలయు.

౨ వేలకొలది మనుష్యులయందు ఒకానొకండుమాత్రము ఉత్కృష్ట పదవిజెందయత్నించునే ను. యత్నించియు సిద్ధిజెందినవారిలో నిజముగ ఒకండుమాత్రమే నన్ను తెలిసికొనుచున్నాఁడు.

కాఁబట్టియే మానుషజన్మమందు బుట్టినచేతనులు ఇప్పుడే ఆత్మానాత్మవిచారంబు జేసి తత్వార్థంబు ఎఱుఁగునది అవశ్యకంబే సరి. దీనిదెలియువలయునన పరబ్రహ్మ స్వరూపంబెట్టియది, పరబ్రహ్మకును చేతనులకును గల సంబంధంబెట్టియది, ఈ చేతనులు పునరావృత్తిరహితమైన శాశ్వతపదవినిపొంది బ్రహ్మానందమునుపొందు క్రమం బెట్టియది ఇవియే మొదలగువిషయములను తత్వపరిశీలనచే తెలియవలయు.

తత్వజ్ఞానప్రాప్తికి అవిచ్ఛిన్నమైన ఉపాసనము అవశ్యకంబనునది సరియేగద! సర్వవేదాంత ప్రతిపాద్యమైన పరబ్రహ్మను పొంద సాధకమగు ఉపాసనము జేయ ఆపరబ్రహ్మకు రెండువిధముల స్వరూపములు గలవని చెప్పబడియున్నది. వాటిలోనొకటి మూర్తస్వరూపంబు లేక సాకారము; మఱియొకటి అమూర్తస్వరూపంబు అనగ నిరాకారంబు లేక అప్రత్యక్షంబైనది. మూర్తస్వరూపంబు భేదావహంబు. అమూర్తస్వరూపంబు శాశ్వతంబైనది. వీటిని వ్యక్తంబనియు అవ్యక్తంబనియు క్రమక్రమంబుగ జెప్పబడియుకలదు. ఈరెంటను ఉనికిజేసి పరబ్రహ్మ అంతటను వ్యాపించి యుండును. ఈ యర్థంబ శ్రీవిష్ణుపురాణంబున గానవచ్చు. (అంశ-౧, అ-౨౨, శ్లో-౫౮.)

ద్వేరూపే బ్రహ్మణస్తస్యమూర్తంచామూర్తమేవచ।
క్షరాక్షరస్వరూపేతేసర్వభూతేష్వవస్థితే॥ *

* ఆపరబ్రహ్మకు రెండురూపములుగలవు. వీటికిమూర్తమనియు అమూర్తమనియు పేరు; మూర్తస్వరూపంబు పరిణామార్హంబగునది. అమూర్తంబుశాశ్వతంబైనది. ఈ రెండురూపంబులు సర్వభూతంబులవ్యాపించియుండును. పరబ్రహ్మయొక్క ఈ రెండుస్థితులనే అంగాంగిభావంబు, ధర్మధర్మిభావంబు, ప్రకారప్రకారీభావంబు, విశేషణ విశేష్యభావంబులని వివరించేటగలదు.

ఇదియునుంగాక పరబ్రహ్మస్వరూపమును ఐదుస్థితులగ్రహించి ఉపాసనము జేయవచ్చునని శ్రీరామానుజాచార్యులు మొదలగు పూర్వాచార్యులు వక్కాణించియున్నారు. అవియేవన: 1 పరము, 2 వ్యూహము, 3 విభవము, 4 అంతర్యామి, 5 అర్చావతారము. అప్రాకృతవైకుంఠంబున నిత్యవిభూతిననుభవించేచే ఉనికిగొన్న పరబ్రహ్మస్వరూపమునకు 'పరము' అనిపేరు; జగత్సృష్టిస్థితిలయాదులకు ఆధారభూతుండై క్షీరాబ్ధియందు శేషశాయియై శ్రీమన్నారాయణ స్వరూపమైయుండు స్థితియే వ్యూహంబు. దుష్టనిగ్రహ శిష్టపరిపాలనరూపంబైన ధర్మసంస్థాపనకుగాను అప్పుడప్పుడు రామకృష్ణాదులుగ అవతరించే పరబ్రహ్మస్థితికి 'విభవంబు' అనిపేరు. సమస్తచేతనవస్తువులందునియంతృవై లోనవ్యాపించి ఉనికిగొన్న పరబ్రహ్మస్వరూపస్థితికి 'అంతర్యామి' అనిపేరు. లోకహితార్థంబుగ అల్పజ్ఞులు విశేషజ్ఞులు కూడ తన్ను ధ్యానించి పూజించేనటుల పరబ్రహ్మస్వరూపంబు అచ్చేటచ్చేట స్వయంవ్యక్తంబై దివ్యమంగళ విగ్రహరూపంబుగ ఉనికిగొన్నస్థితికి 'అర్చావతారంబు' అని పేరు. ఈఐదుస్థితులయందును పరబ్రహ్మయొక్క క్షరాక్షర రూపంబు గానవచ్చు.

పైజెప్పిన అక్షర లేక అవ్యక్తరూపంబు ఉపాసనమునకు కష్టసాధ్యంబు. ఏలనన, అటువంటి స్వరూపంబు సూక్ష్మదర్శులగు యోగులకును దురవగాహంబైనది. అది ఎట్లన, భగవద్గీత, అ-౧౨, శ్లో-3, ౫.

యేత్వక్షరమనిర్దేశ్యమవ్యక్తంపర్యుపాసతే।
సర్వత్రగమచింత్యంచకూటస్థమచలంధ్రువం।
సన్నియమ్యేంద్రియగ్రామంసర్వత్రసమబుద్ధయః।
తేప్రాప్నువంతిమామేవసర్వభూతహితేరతాః॥
క్లేశోధికతరస్తేషామవ్యక్తాసక్తచేతసాం।
అవ్యక్తాహిగతిర్దుఃఖందేహవద్భిరవాప్యతే॥ *

* ఏఉపాసకులు నాశరహితుఁడయ్యు, నిర్ణయింపన సాధ్యుఁడయ్యు, ఇంద్రియములకు అగోచరుఁడయ్యు, ఎచ్చెటెచ్చటను వ్యాపించియు అచింత్యుఁడయ్యు, ప్రకృతిని నియమించెదగిన వాఁడయ్యు, స్థిరస్వరూపుఁడయ్యు, ఎల్లప్పటికిని శాశ్వతుఁడయ్యు, ఉండుపరబ్రహ్మను తమ ఇంద్రియములనన్నిటినిజయించి సమస్తపదార్థంబులందును సమబుద్ధులై ఉపాసనముచేయుదురో, సమస్త ప్రాణులందును హితచింతకులైన ఆలాటియోగులు నన్నే పొందుదురు. ఇట్లు అవ్యక్తోపాసనము జేయువారికి విశేషమైన కష్టముకలదు. శరీరాభిమానులగు జనులకు అవ్యక్తోపాసనమార్గము బహుకష్టముచే సఫలమై చేకూఱును.

అయినను వ్యక్తోపాసనంబు సులభసాధ్యంబనియు, అటువంటి సరూపోపాసనముచేతనే పైజెప్పినకష్టతరంబగు అవ్యక్తోపాసన ఫలంబుదొరకుననియు శ్రీకృష్ణుఁడే అర్జునునకు ఉపదేశము జేసియున్నాఁడు. (భగవద్గీత, అ-౧౨, శ్లో-౨.) కాబట్టి సరూపోపాసనమువలననే కష్టతరంబగు అరూపోపాసనఫలంబుదొరకు విషయమై సులభమగు మార్గమును ఉపాసకులు చేకొనరాదేల ?

పైజెప్పిన వ్యక్తరూపోపాసనమందు కొందఱు పరబ్రహ్మ ఒకటియే అంతటను వ్యాపించి ఏకాకారమైయుండునని సర్వత్రసమదృష్టిచేజూచి ప్రపత్తిజేయుదురు. ఇట్లుసర్వంబు వాసుదేవమయంబని తెలియుజ్ఞానులు బహుదుర్లభంబైనందున (భగవద్గీత, అ-౭, శ్లో-౧౯.) మఱికొందఱు పరబ్రహ్మతేజోంశ సంభవంబులైన సూర్య, చంద్ర, అగ్ని, గరుడ, అశ్వత్థ, సముద్ర, గంగ, మొదలైన విభూతియుక్త పదార్థంబులను పూజింతురు. దీనికాధారము భగవద్గీత (అ-౧౦, శ్లో-౪౧)

యద్యద్విభూతిమత్సత్వం శ్రీమదూర్జితమేవవా।
తత్తదేవావగచ్ఛత్వం మమతేజోంశసంభవం॥ *

* ఏఏవస్తువు సంపద్యుక్తమయ్యు, శక్తివిశిష్టమయ్యు, ఊర్జితమయ్యు ఉన్నదో ఆలాటివస్తువులను, నాయొక్క తేజస్సుయొక్క అంశముచే బుట్టినవని, నీవు తెలుసుకొనవలయు.

ఈరెండు ఉపాసనక్రమములకంటెను ఉత్తమమయ్యు విశేషజ్ఞులకును అల్పజ్ఞులకునుకూడ సర్వసులభమయ్యు వుండునది అర్చావతారోపాసనంబు. దీనివిషయమై భగవద్గీతయందు చెప్పియుండునదేమన: (అ - ౯, శ్లో - ౧౫)

జ్ఞానయజ్ఞేనచాప్యన్యే యజంతోమాముపాసతే।
ఏకత్వేనపృథక్త్వేన బహుధావిశ్వతోముఖం॥ *

* మఱికొందఱు జ్ఞానమనుయజ్ఞముచే నన్ను ఆరాధించి, పరబ్రహ్మస్వరూపమగు నేను ఒకడే యనియు నానావిధస్వరూపుడనియు, ప్రపంచాకారముగ బహురూపుడనియు నన్ను ఉపాసనము జేయుదురు.

ఈశ్లోకపుకోనయందు చెప్పియుండు పరబ్రహ్మపు విశ్వరూపాకారమును అర్జునుఁడు తనకు పరమసఖుఁడైన శ్రీకృష్ణుని దివ్యశరీరంబున జూచినది. ఇటువంటి ఆశ్చర్యకరమైన తనవిశ్వరూపమును సూక్ష్మాకారముగ తనయందు దాచియుండి లోకహితార్థంబుగచూపు అవతారమునకు అర్చావతారంబనిపేరు. ఈదివ్యమంగళవిగ్రహమందు సాక్షాత్ శ్రీమన్నారాయణుఁడు స్వావయవభూతంబైన 'చిత్' 'అచిత్' అనుతత్వములను తనశస్త్రభూషణాదులుగ ధరించియుండును. ఈయర్థము శ్రీవిష్ణుపురాణంబున గానవచ్చును.

క్షరాక్షరమయో విష్ణుర్బిభర్త్యఖిలమీశ్వరః।
పురుషావ్యాకృతమయంభూషణాస్త్రస్వరూపవత్॥

అస్త్రభూషణసంస్థానస్వరూపంరూపవర్జితః।
బిభర్తిమాయారూపోసౌ శ్రేయసే ప్రాణినాంహరిః॥ *

* సర్వవ్యాపకుడైన విష్ణువు క్షరరూపుడై, ఉనికి జెంది ప్రకృతిపురుషాత్మకమైన అశేషప్రపంచమును తనకుభూషణమగు అస్త్రశస్త్రరూపములుగను ధరించియుండును. ఆశ్చర్యగుణచేష్టితుడగు శ్రీహరి తాను స్వాభావికముగ రూపరహితుడుగ నుండినను ఈలాగుఅస్త్రభూషణముల చేఉనికిగొన్నస్వరూపమును చేతనుల ఉజ్జీవనార్థమై ధరించియుండును.

శ్రియఃపతియైన సాక్షాద్విష్ణువు అర్చావతారంబున ప్రపంచపు అఖిలతత్వంబులను తనశస్త్రభూషణాదులుగ ధరించియుండు క్రమంబెట్లన (విష్ణుపురాణము అంశం-౧, అధ్యా-౨౨, శ్లో. 2-23).

ఆత్మానమస్యజగతో నిర్లేపమగుణామలం।
బిభర్తికౌస్తుభమణి స్వరూపంభగవాన్హరిః॥
శ్రీవత్ససంస్థానధరం అనంతేచసమాశ్రితం।
ప్రధానంబుద్ధిరప్యాస్తే గదారూపేణమాధవే॥
భూతాదిమింద్రియాదించ ద్విధాహంకారమీశ్వరః।
బిభర్తిశంఖరూపేణ శార్ఙ్గరూపేణచస్థితం॥
బలస్వరూపమత్యంతం జవనాన్తరితానిలం।
చక్రస్వరూపంచమనో ధత్తేవిష్ణుఃకరేస్థితం।

పంచరూపాతుయామాలా వైజయంతీగదాభృతః।
సాభూతహేతుసంఘాతా భూతమాలాచవైద్విజ॥
యానీంద్రియాణ్యశేషాణి బుద్ధికర్మాత్మకానితు।
శరరూపాణ్యశేషాణి తానిధత్తేజనార్దనః॥
బిభర్తియచ్చాసిరత్న మచ్యుతోఽత్యంతనిర్మలం।
విద్యామయంతుతద్జ్ఞాన మవిద్యాచర్మసంస్థితం॥

పై వ్రాసిన శ్లోకములయర్థంబు ముందుంబోవు పట్టియందు సూక్ష్మముగ సూచించియున్నది.

౧ ఆత్మా (పురుష) = కౌస్తుభమణి.
౨ ప్రదాన (ప్రకృతి) = శ్రీవత్సమనుమచ్చ
౩ బుద్ధి (మహత్తు) = గద.
౪ భూతాది (తామసాహంకారము) = శార్ఙ్గాయుధము.
౫ ఇంద్రియాది (సాత్వికాహంకారము) = శంఖము.
౬ మనస్సు = చక్రాయుధము.
౭ సూక్ష్మపంచభూతము, స్థూలపంచభూతము = వైజయంతీవనమాల.
౮ జ్ఞానేంద్రియ కర్మేంద్రియములు = బాణములు.
౯ జ్ఞానము (నిర్మలము) = నందకంబను ఖడ్గము.
౧౦ అజ్ఞానము = నందకమును మూసియుండు ఒఱ.

ఈయర్థమునే కవితార్కికకేసరియను బిరుదుచే ప్రసిద్ధులైన శ్రీమద్వేదాంతదేశికులు అధికారసంగ్రహంబను గ్రంథమున "పురుడన్మణివరమాగ" యను ౪౧ - వ పద్యమున విశదపఱచియున్నారు. ఇట్లు చిదచిద్విశిష్టుండైనసాక్షాత్ పురుషోత్తముండే అర్చావతారంబున కనుబడుటచే స్వయంవ్యక్తముగ శ్రీరంగక్షేత్రమందు విజయముజేసియుండు శ్రీరంగనాథుని వైరాగ్యనిధియైన తొండరడిప్పొడియాళ్వార్లవారు వైకుంఠాధిపతియైన సాక్షాత్ శ్రీపరవాసుదేవుండే యని భావించినది న్యాయమే. ఈయర్థమునే తాము అనుసంధానము జేసినదిగాక లోకమునకంతయు బోధించి ఉపకారము జేసిరి.

సౌలభ్యాతిశయమును విశేషముగజూపించి సాక్షాత్ విష్ణువు అర్చావతారంబున భక్తాదులకు అనుకూలముగ ఉండునటుల "తిరునరైయూర్" 'తిరుపతి'

మొదలగు స్థలములందు నిలచియుండువాడుగను, "తిరుక్కోవిలూరు" మొదలగు దివ్యదేశములందు నడచిపోవువాడుగను, "తిరువాలి" మొదలగు పుణ్యస్థలముల గూర్చునికి గొన్నవాడుగను, కుంభకోణము, శ్రీరంగము, తిరువళ్ళూరు, శ్రీరంగపట్టణము మొదలగుదివ్యదేశములందు నాగపర్యఙ్కమున శయనించియున్నవాడుగను కనుబడును. ఇట్లుపరబ్రహ్మను ధ్యానింపవలయునని శ్రీమద్భాగవతంబున స్పష్టపఱచియున్నది. (స్కం - 3, అధ్యా - ౨౮, శ్లో - ౧౯.)

స్థితం వ్రజన్తమాసీనం శయానంవాగుహాశయం।
ప్రేక్షణీయేహితంధ్యాయేత్ శుద్ధభావేనచేతసా॥ *

* పరిశుద్ధమైన అంతఃకరణముచే (ఆపరబ్రహ్మను) నిలచియుండువానినిగను, నడచిపోవువానినిగను, కూర్చుకొనియుండువానినిగను, శయనించియుండువానినిగను, ఈలాగుదర్శనీయమైన కల్యాణగుణ కర్మవిశిష్టునిగ ధ్యానించేవలయు.

ఈయర్థమునే చతుష్కవిప్రధానులైన తిరుమఙ్గైయాళ్వార్లవారు "తిరుమొழி" యను గ్రంథంబున (౧౩౧ వ-పాశురము) వక్కాణించియున్నారు.

ఇట్లు సర్వసులభుడైన సర్వేశ్వరుని చేతనులుసమీపించి నిత్యకైఙ్కర్యలాభమునుపొంద ననేకోపాయములను పేరాళముగ తెలియపఱచియున్నను, చిరకాలపరిశ్రమసాధ్యంబులైన వానినివిడిచి కలికల్మషావహంబైన ఈకాలంబునకు అనుగుణముగ చేతనులకుసులభముగ ఫలప్రాప్తిచేకొనునట్లు పూర్వాచార్యులు నవవిధంబులైన ఉపాయసోపానములను ఏర్పఱచియున్నారు. అది ఎట్లన:

శ్రవణంకీర్తనంవిష్ణోః స్మరణంపాదసేవనం।
అర్చనంవన్దనందాస్యం సఖ్యమాత్మనివేదనం॥ ÷

÷ సమస్త చిదచిద్వస్తువులందును వ్యాపించియుండు జగదీశ్వరుని అద్భుతచేష్టకథాశ్రవణమును, వానిదివ్యనామ సంకీర్తనమును, వానిగుణకర్మ స్మరణమును, వాని దివ్యపాదసేవయును, వాని దివ్యమంగళవిగ్రహపు పూజయును, వానికి నమస్కరించుటయును, అతనికి అవిచ్ఛిన్నమైన కైఙ్కర్యమును, వానియందు ప్రీత్యతిశయంబున వానితోడిస్నేహమును, తుదకు తన్నేవానికి సమర్పించుటయును, ముముక్షులుచేయదగినవి.

కాబట్టి భక్తుడైనట్టిడు ప్రొద్దుననుండి రాత్రివరకు తానుస్వభావముగజేయదగిన ఉషఃకాలప్రబోధ, దంతధావన, స్నాన, భోజన, పిపాసోపశమన, తాంబూల

చర్వణ, నిద్ర మొదలగు కార్యములు అర్చావతారపు సాక్షాత్ పరవాసుదేవునకును తనవలెనే ఉన్నవని భావించి వాటిని అతనికి నిసమర్పించి తరువాత వాటిని భగవత్ప్రసాదరూపముగ తానుస్వీకరించేను. ఇట్లు ఎల్లకాలము కైంకర్యము చేయుచేరాగా తన సర్వపాపములు తొలగి కర్మపాశము వలన విడిపించబడును. మనుజేనకు సహజమైన స్నానపాన భోజనాదులను అతనికే (పరబ్రహ్మకు) ప్రథమతః సమర్పించి తరువాత వాటిని భగవచ్ఛేషరూపముగ నడపించేవలయుననియు, తనకు భక్తిపురస్సరముగ సమర్పించిన పత్ర, పుష్ప, ఫల, జలాదులను అవాప్తసమస్తకాముండైనను పరబ్రహ్మ తానుస్వీకరించేననియు సాక్షాత్ శ్రీకృష్ణుండే అర్జునునకు ఉపదేశించియున్నాడు. అది ఎట్లన:

యత్కరోషి యదశ్నాసి యజ్జుహోషి దదాసి యత్।
యత్తపస్యసి కౌంతేయ తత్కురుష్వ మదర్పణం॥ IX - 27.

పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి।
తదహం భక్త్యుపహృతం అశ్నామి ప్రయతాత్మనః॥ IX - 26.

మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు।
మామేవైష్యసి యుక్త్వైవ మాత్మానం మత్పరాయణః॥ IX - 34.

మచ్చిత్తా మద్గతప్రాణాః బోధయంతః పరస్పరం।
కథయంతశ్చ మాం నిత్యం తుష్యంతి చ రమంతి చ॥ X - 9.

I. కుంతీపుత్రుడైన అర్జునుడ, నీవు ఏమి చేయుదువో, ఏమి భుజింతువో, ఏమి హోమము చేయుదువో, ఏమి దానము చేయుదువో, ఏ తపస్సు చేయుదువో, వాటినంతయు నాకే సమర్పించేము.

II. ఎవడు భక్తిచే నాకు ఒక దళమైనను, పుష్పంబైనను, పండునైనను, నీటినైనను, సమర్పించునో, అట్లు భక్తిపురస్సరముగ పరిశుద్ధాంతఃకరణముచే సమర్పించినవాటిని నేను భుజించెదను.

III. మనస్సు నాయందే యుంచి, నా భక్తుడై, నన్నే పూజించియుండుము, నాకు నమస్కరించేము. ఇట్లు నన్నే నమ్మియుండువాడుగ నీ చిత్తమును నియమించియున్నట్టైన నీవు నన్నే పొందుదువు.

IV. నాయందే మనస్సు గలిగియు, నాయందే ప్రాణము ధరించేకొనియు, పరస్పరముగ నన్ను గురించియే బోధించేచేను, నిత్యము నా నామసంకీర్తన మేజేసియు, కొందఱు ఉపాసకులు ఉప్పొంగి ఆనందించేచేన్నారు.

ఈలాగు భగవత్పరాయణులయ్యు, భాగవతనిష్ఠాగ్రేసరులయ్యు, మహావైరాగ్యసంపన్నులయ్యు, భగవద్భాగవతకైంకర్యంబే తమకు పరమప్రాప్యంబని నిశ్చయబుద్ధిగలవారైయ్యు ఉండిన తొండరడిప్పొడి యాళ్వార్లవారు ఎల్లప్పుడును శ్రీరంగనాథుని అవిచ్ఛిన్నకైంకర్యమున నిరతులై కాలక్షేపము జేయుచుండిరి.

ఈలాటి మహాత్ముల ప్రబోధకీసూక్తియందు జెప్పియుండు (సాక్షాత్ పరవాసుదేవుడైన) శ్రీరంగనాథుని ఉద్బోధజేయు కైంకర్యము, ముముక్షులగుచేతనులు ప్రొద్దుననుండి రాత్రివరకు జరిపించే ఇతరకైంకర్యాదులకు ఉపలక్షణంబని తెలియునది.

ఈ “తిరుప్పళ్ళియెళ్ళుచ్చి” యను గ్రంథపు పది పాశురములందును, దొరలను స్తుతిపాఠకులు స్తుతించురీతిని తొండరడిప్పొడియాళ్వార్లవారు ప్రభాతసూచకములను విజ్ఞాపించి “ఆరాధనకాలముసమీపించెను, ప్రబోధకాలమందు జూడదగిన మంగళద్రవ్యములు సిద్ధమైయున్నవి, మంగళవాద్యములు చుట్టును అల్లుకొనియున్నవి, భాగవతులకు దాసభూతుడైన నేనును, నలువ, దివస్పతి, కుమారస్వామి, మొదలగు దేవతలందఱు నీవు ప్రబోధమగు దివ్యదర్శనమును చేకొని ఆనందించి దివ్యపాదముల కెఱగి మంగళాశాసనముజేయ అవసరప్రతీక్షకులై కాచియున్నారము. కాన కారుణ్యనిధియైన నీవు ఎచ్చరికగొని మమ్ముకటాక్షించి దాసభూతులైన మాయొక్క కైంకర్యమును అంగీకరించేవలయు” అని ప్రార్థించియున్నారు.

ఈ గ్రంథపు పాశురములు “ఎణ్ శీర్ కళ్ళినెడిలడి యాశిరియ” మను వృత్తమున వ్రాయబడియున్నది.

ఈ గ్రంథంబున “ழ” యను తమిళభాషాక్షరం బుపయోగింపబడియున్నది. దీనికి తెనుగున “ళ” యనునది ఇంచుమించుగ సరిపోలును: ఉ॥ ఆழ்వార్, ఆళ్వార్. ఇదియునుంగాక “ற” యనుఅక్షరంబు “త్త” మఱియు “ట్ట” యను రెండక్షరములకు మధ్యమంబుగ నుచ్చరించును.

శ్రీః

శ్రీమతే రామానుజాయ నమః.

తొండరడిప్పొడి యాళ్వార్లవారు అనుగ్రహించిన

వేదార్థసారమైన

తిరుప్పళ్లియెழுచ్చి

వీరివిషయమై తిరువరంగప్పెరుమాళరైయర్ సాయించిన

తనియన్ శ్లోకము.

శ్లో॥ తమేవ[1] మత్వా పరవాసుదేవం రంగేశయం రాజవదర్హణీయం।
ప్రాబోధకీం యోఽకృత సూక్తిమాలాం [2]భక్తాంఘ్రిరేణుం [3]భగవంతమీడే॥ ౧॥

తం-ఏవ=తమేవ-పరవాసుదేవం, అనుపదముతో	ప్రాబోధకీం - ప్రాతఃకాలమందు మేలుకొలుపు
మత్వా - ప్రపత్తిచేసి - భావించి [అన్వయము]	యః - అకృత - ఎవరుఅనుగ్రహించిరో [చేసిన]
పరవాసుదేవం - పరమపదనాథుడనియే	సూక్తిమాలాం - గ్రంథమాలికను
రంగేశయం - శ్రీరంగమునందుపవ్వళించియుండు	భక్తాంఘ్రిరేణుం - భక్తాంఘ్రిరేణుఅను
రాజవత్ - మహారాజువలె	భగవంతం - పూజ్యులైనఆళ్వార్లను
అర్హణీయం - పూజ్యుడైన	ఈడే - స్తుతించినమస్కరించుచున్నాడను.

అఖిల భూమండలాధిపతియైన సార్వభౌమునివలె భక్తిచే పూజింపఁబడుచున్నవాఁడై శ్రీరంగక్షేత్రమందు శేషపర్యఙ్కముపై పవ్వళించియుండు శ్రీరంగనాథుని వేదాంత ప్రతిపాద్యుఁడైన ఆ సాక్షాత్ పరమపదనాథుఁడే అని భావించి ప్రపత్తిచేసి ప్రభాతకాలమందు యోగనిద్రవల్ల ఉద్బోధమొనర్చునట్టి దివ్య గ్రంథమాలను లోకహితార్థమై ఎవరురచియించిరో అట్టివైభవముగల జ్ఞానభక్తివైరాగ్యభూషితులైన భక్తాంఘ్రిరేణు అనుతిరునామముగల పూజ్యులైనతొండరడిప్పొడి యాళ్వార్లవారిని స్తుతించి వందనము చేయుచున్నాఁడను.

[1] ఏవార్థమువలన పరవాసుదేవుఁడనియు, మఱియు వేరొకండు కాఁడనియు తాత్పర్యము. దీనికాధారము:—శ్లో॥ కావేరీ విరజా సేయం వైకుంఠం రంగమందిరం। స వాసుదేవో రంగేశః ప్రత్యక్షం పరమం పదం॥ దీనిఅర్థము. ఈ కావేరీనదియే విరజానదియు, శ్రీరంగక్షేత్రమే వైకుంఠమనియు, ఈరంగనాథస్వామియే వాసుదేవుఁడనియు, ఇదియే ప్రత్యక్షమైన పరంధామమనియు తెలియునది. రంగేశుఁడైన పరవాసుదేవుఁడే శ్రీరంగక్షేత్రమందు వేంచేసి లీలావిభూతియగు ఈ భూలోకమును, నిత్యవిభూతియగు శ్రీవైకుంఠమును పరిపాలనము చేయుచున్నాఁడు.

[2] ఈ పదమునందు తొండరడిప్పొడి ఆళ్వార్లవారు సాయించిన “తిరుమాల” అనెడి గ్రంథము అంతర్భూతమై నిలుచుచున్నది.

[3] భక్త=భగవద్దాస భూతులైన వైష్ణవుల; అంఘ్రి=పాదముల, రేణు=రజఃకణములు అనగా పాదధూళి. (ఈమూడుపదములుచేరి తొండర్-అడి-పొడి, అని అయినది.)

శ్లో॥ మణ్డఙ్గుడియెన్బర్మా మఱైయోర్మన్నియశీర్
త్తొణ్డరడిప్పొడి తొన్నకరం[1] వణ్డు
తిణర్త్తవయల్[2] తెన్నరఙ్గత్తమ్మానైప్పళ్ళి
యుణర్త్తుంపిరాన్[3] నుదిత్తవూర్. ౨

మణ్డఙ్గుడిఎన్బర్ - మండంగుడి అందురు.
మామఱైయోర్ - మహాశాస్త్రవేత్తలు
మన్నియశీర్ - శాశ్వతకీర్తిగల
తొణ్డరడిప్పొడి - తొండరడిప్పొడియని తిరు
నామముగలవారి
తొల్నకరం - పురాతనపట్టణము
వణ్డు - తుమ్మెదలు

తిణర్త్తవయల్ - అవిచ్ఛిన్న శబ్దములుగల పరి
పొలములుగల
తెన్నరఙ్గత్తు - శ్రీరంగక్షేత్రమునందు
అమ్మానై - పవ్వళించియుండుసర్వస్వామిని
పళ్ళియుణర్త్తుం - మేల్కొలుపునట్టి
పిరాన్ - స్వామి
ఉదిత్తవూర్ - అవతరించినపట్టణము.

భ్రమరములు ఎడతెగక ఝుంకారము చేయుచుండు పొలములచే పరివేష్టిత మును, సున్దరమునగు శ్రీరఙ్గక్షేత్రమునందు శేషపర్యఙ్కముపై శయనించికొని యోగనిద్రజేయుచున్న శ్రీరఙ్గనాథుని నిద్రవిడచి మేల్కొనుటకై విన్నపము చేసుకొన్న శ్రీతొణ్డరడిప్పొడి యాళ్వార్లవారు అవతరించిన దివ్యదేశము, శాశ్వతమైనకీర్తిగల తిరుమండంగుడియని, పూజ్యులై వేదాధ్యయనసంపన్నులైన శ్రోత్రియులు కొనియాడుదురు.


బ. వి. రామానుజదాస్

1 ఆళ్వార్లవారు అచ్చట అవతరించినందున దీనికి ఆవైశేష్యంబు పుట్టినది. "తెన్నగరం" యనిపాఠాంతరము; అప్పుడు "దర్శనీయమైన పట్టణము అని తాత్పర్యము.

2 భ్రమరములు గుంపుజేరి ఝుంకారముచేయుచు మధుపానముచేయునట్టి కలువపుష్పములు వికసితమైయుండు కేదారములు శ్రీరంగక్షేత్రమును జుట్టియున్నవనియు, జలమునిండి యథేష్టముగానున్నదనియు తాత్పర్యము.

3 పిరాన్—ఉపకారకుడు. ఎందువల్లననగా, ఈ ప్రబంధమును రచియించి ముందు కాలపు వారికి అనుసంధించునటుల ఉపకారము జేసినందుకు.

కదిరవన్కుణదిశై చ్చికరంవన్దణైందాన్ కనవిరుళకన్డదు కాలైయంపొఴుతాయ్।
మదువిరింతొఴుగినమామలరెల్లాం వానవరరశర్కళ్ వన్దువన్దీణ్డి।
యెదిర్తిశైనిఱైందనరివరొడుంపుకున్ద విరుజ్గళిఱ్ఱిట్టముంపిడియొడుమురశు
మదిర్తలిలలైకడల్పోన్ఱుళ తెజ్గు మరజ్గత్తమ్మాపళ్లియెఴున్దరుళాయే ౧

కదిరవన్ కుణదిశైచ్చికరం - సూర్యుడుతూర్పు దిక్కు
వన్దణైన్దాన్ - వచ్చి చేరినాడు
కనఇరుళ్ - ఘనమైనచీకటి
అకన్డతు - దూరమైనది
కాలైయంపొఴుతాయ్ - వెలురుపాటు కాలమై
మదువిరిన్దొఴుగిన - వికసితమైమధువు ప్రవహించేను
మామలరెల్లాం - గొప్పగొప్ప పుష్పములు
వానవర్ అరశర్కళ్ - దేవతులు, రాజులు
వన్దువన్దు ఈణ్డి - వచ్చివచ్చిచేరియున్నారు
ఎదిర్తిశైనిఱైన్దనర్ - ఎదురుగాగుంపుగానిండి

ఇవరొడుంపుకున్ద - వీరికిపంపనముగావచ్చిన
ఇరుంకళిఱు ఈట్టముం - పెద్దవైన మొగయేనుగలకూటము
పిడియొడు - ఆడయేనుగలతో
మురశుం - మురజవాద్యము
అదిర్తలిల్ - శబ్దముచేయుటయందువలెనే
అలైకడల్ పోన్ఱు - అలలుగలసముద్రఘోషము
ఉళదుఎజ్గుం - ఎక్కడెక్కడను ఉండునుమీ
అరజ్గత్తమ్మా - శ్రీరంగమున వేంచేసియున్నఓస్వామీ
పళ్లిఎழுన్దు - శయనమునుంచిలేచి
అరుళాయే - కృపచేసికటాక్షింపవలెను.

సర్వరక్షకుడవైన ఓస్వామి! ఆశ్రితవ్యామోహముచేత నిద్రబోవు నీవు దాసభూతులమైన మాయొక్క విజ్ఞాపనము లాలింపుము. లోకసాక్షియైనదినమణి తూర్పు దిక్కున ఉదయగిరియొక్కశిఖరమును అప్పుడేచేరెను; రాత్రియంతయు వ్యాపించిన గాఢాంధకారము దూరమైపోయినది. నీఆరాధనముచేయుటకు యోగ్యమైనముఖ్య కాలము సమీపించినది; తామరమొదలైన గొప్పగొప్పపుష్పములు వికసితమై వాని నుండిమధువుప్రవహించేచున్నది; దేవతులు మఱియు మహారాజులువచ్చివచ్చి కూడి ఉభయవిభూతివిశిష్టుడవైన నీసన్నిధియెదురుగా నీకటాక్షవీక్షణమునకై గుంపుగా నిండియున్నారు; వీరితోడవచ్చిన వీరివాహనములైన మొగయేనుగుల సమూహము ఆడయేనుగులసమూహము మఱియు మురజవాద్యములు వీనిమహాధ్వని అలలు గల సముద్రఘోషమువలెనే అంతట వ్యాపించియున్నది; కాబట్టి శ్రీరంగక్షేత్రమునకు అధిపతియైన శ్రీరంగనాథస్వామీ! నీవు ఈప్రాతఃకాలమున దివ్యపర్యంకమునుండిలేచి దాసభూతులమైన మమ్ము కటాక్షించి మమ్ము కైంకర్యవృత్తిలోనియమించి అనుగ్రహింపవలెను.

పూర్వాద్రేశ్శిఖరంగతో దినమణిర్గాఢంతమో నిర్గతం। ప్రత్యూషః ప్రబభూవ పద్మనివహాత్ప్రోత్ఫుల్లపత్రాన్మధు। నిష్యన్దత్యఖిలాస్సురా నృపతయోఽప్యాగత్య యుష్మత్పుర। స్సంఘీభూయ సుసంస్థితాస్సదనుగైర్నాగైర్మదచ్యోతిభిః ॥౧॥ శైలాకారసమానకాయకరిణీబృందైః కృతైర్బృంహితైః। రాశాపుష్కరకనాదయుక్తమురజావాద్యస్య శబ్దేన చ। ప్రోద్యద్భంగసముద్రఘోషవదహో వ్యాప్తం సమస్తం జగ। ద్రఙ్గాధ్యక్షకృపానిధే శయనాదుత్థాయ రక్ష స్వనః॥౨॥

కొళుంగొడిముల్లైయిన్ కొళుమలరణవి కూర్న్దదు కుణదిశై మారుతమిదువో
ఎళుందనమలరణై ప్పళ్ళికొళ్ళన్న మీన్పనినన్నైన్ద ఇమ్మరుంజిఱకుదఱి
విళుంగియముదలైయిన్పిలంపురై పేళ్వాయ్ వెళ్ళెయిఱుఱవదన్విడత్తినుక్కనుంగి
యళుంగియవానైయినరుందుయరెకెడుత్త వరఙ్గత్తమ్మా పళ్ళియెళుందరుళాయే ౪

కొళుంకొడిముల్లైయిన్ - పొడుగుగా పెరిగిన తీగె
లుగల
కొళుమలర్ అణవి - సుందరమైన పూలపరిమళ
[మునువహించి
కూర్న్దతు - వ్యాపించెను
కుణదిశై మారుతమితువో - తూర్పుదిక్కున గాలి
ఎళుందన - బయలుదేరెను
మలర్ అణై - తామర మొదలైన పూలపాన్పుపైన
పళ్ళికొళ్ అన్నం - నిద్రించు హంసపక్షులు
ఈన్పనినన్నైన్ద - రాత్రియందుబడిన మంచుచేత
[తడిసిన
తంఇరుంశిఱకు - తమ పెద్దరెక్కలను
ఉదఱి - ఝాడించుకొని

విళుంగియముతలైయిన్ - మ్రింగిన మొసలి
[యొక్క
పిలంపురై - గుహనుబోలిన
పేళ్వాయ్ - గొప్పనోరుగల
వెళ్ళెయిఱుఱ - తెల్లగానుండు పండ్లుతగలగా
అదన్ విడత్తినుక్కు - దానిదంతపువిషమునకు
అనుఙ్గిఅళుంగియ - భయపడిఆర్తధ్వనిచేసిన
ఆనైయిన్ - శ్రీగజేంద్రుని
అరుంతుయర్ కెడుత్త - కడుదుఃఖమునుపోగొట్టిన
అరఙ్గత్తమ్మా - శ్రీరంగములో వేంచేసియున్న స్వామీ
పళ్ళిఎళుందు - శయనమునుంచి లేచి
అరుళాయే - కృపచేసికటాక్షింపుము.

ఓస్వామీ, దాసభూతులమైన మాయొక్కమనవి ఆలకింపవలెను. ప్రభాతసూచకముగా తూర్పుదిక్కుయొక్క ఈమారుతము విస్తారముగ పెరిగినలతలుగల మల్లెచెట్టుయొక్క సుందరమైన పూలవాసనను వహించివచ్చి, మీరంతటు ఇంక నెందుకు నిద్రించెదరు అనులాగున వ్యాపించుకొని వీచుచు నిచ్చోట అభివృద్ధియగుచున్నది; కమలము మొదలైన పుష్పపాన్పుపైననిద్రించు హంసపక్షులు రాత్రియందు కురిసిన మంచుచే తడిసిన తమవిశాలమైన రెక్కలను విదులించుకొని బయటబయలుదేరినవి. ఈలాగున ప్రభాతసమయపు నీఆరాధనకాలము సమీపించినది. తన్ను మ్రింగవచ్చిన గొప్పమొసలియొక్క గుహవలెనుండు వెడలుపైన నోటితెల్లనిపండ్లు తనశరీరమును తగలగా దానిదంతపువిషమునకు భయపడి నిన్ను శరణుబొంది ఆర్తధ్వనిజేసిన శ్రీగజేంద్రుని మిక్కుటమైనదుఃఖమును నివారించిన ఆశ్రితవత్సలుండైన శ్రీరంగనాథస్వామీ! యోగనిద్రనుండి మేల్కొని ఆర్తులమైన మాయందుకృపజేసి మమ్ముకటాక్షించి మమ్ము నీకైంకర్యవృత్తియందు నియమింపవలెను.

వల్లీకోమలమల్లికాసుమనసామామోదసంభారకం । ప్రాచీగంధవహోవహన్నభియయౌ కృత్వాసుమన్దాంగతిం ॥ పత్త్రాలంకృతపంకజాతశయనే నిద్రాసుఖాహ్లాదితాః । చక్రాఙ్గానిశిజాతహైమతతిభిస్సంప్లావితాచ్ఛచ్ఛదాః ॥౭॥ ధూన్వన్త్యద్యదరీసమానవదనాన్మృత్యూపమాద్దారుణాత్ । గ్రాహాత్తీక్ష్ణవశక్షదన్తనికరక్ష్వేళాత్ప్రభీతంద్విపం ॥ దీనధ్యానయుతంరరక్షసహరి స్త్వందీననాథోనా । రఙ్గాధ్యక్షకృపానిధేఽపిశయనాదుత్థాయరక్షస్వనః ॥౮॥

కుడరొళిపరన్దనకూర్న్తిశై యెల్లామ్ తున్నియతారకై మిన్నొళికురుజ్గి
పడరొళిపశుత్తనన్పనిమదియివనో పాయిరుళగన్డతుపైంపొழிల్క్కముకిన్
మడలిడైక్కీఱివణ్పాళైకళ్ నాఱ వైకఱైకూర్న్దదుమారుతమిదువో
అడలొళితికழ్ తరుతికిరియన్దడక్కై అరజ్గత్తమ్మా పళ్ళియెழுందరుళాయే 3

కుడరొళివరన్దన - సూర్యకిరణములువ్యాపించినవి
కూర్న్తిశైయెల్లాం - ఆవరింపబడిన అన్నిదిక్కులయందును
తున్నియతారకై - నిండిననక్షత్రములు
మిన్నొళికురుంగి - మినుగుప్రకాశముకుందిపోయి
పడరొళి - విస్తరించినప్రకాశముగల
పశుత్తనన్ - కళకుందెను
పనిమతిఇవనో - చేల్లగానుండుఈచంద్రుడు
పాయ్ఇరుళ్ - మూసుకొనినచీకటి
అకన్డదు - వెనుకకుపోయెను
పైంపొழిల் - పనిమియుద్యానములయందుండు
కముకిన్ - పోకమ్రానుల
మడలిడైక్కీఱి - లేతమట్టలనడుమచీల్చుకొని
వణ్పాళైకళ్ - బయల్పడిన పుంబాళలు
నాఱ - వాసనగొట్టగా
వైకఱై - ప్రాతఃకాలపు
కూర్న్దదు - వ్యాపించినది
మారుతంఇదువో - ఈవాయువు
అడలొళి - స్ఫురత్తైనప్రకాశము
తిగழ்తరు - వెలిగించే
తికిరి - శ్రీచక్రాయుధమునుధరించిన
అంతడక్కై - సుందరముగాను విశాలముగానుండుహస్తములుగల
అరజ్గత్తమ్మా - శ్రీరంగమునందు వేంచేసియుండు ఓస్వామీ
పళ్ళియెழுందు - నాగపర్యఙ్కమును విడిచిలేచి
అరుళాయే - దాసభూతులమైనమమ్ముకటాక్షింపవలెను.

సర్వలోకశరణ్యుడైన ఓ స్వామీ! నీ తిరువడిలో విజ్ఞాపించుకొనుట యేమనఁగా ప్రభుత్వసూచకముగా ఆవరించినదిక్కులందంతట సూర్యకిరణములు వ్యాపించినవి; రాత్రియంతయు ధళధళమని ప్రకాశించుచుండిన నిండిననక్షత్రములు కళాహీనమైనవి, చంద్రుఁడు తనకాంతియుడిగి వ్యత్యస్తస్వరూపుఁడై అగుపడుచున్నాఁడు. అష్టదిక్కులయందును రాత్రియంతయు కమ్ముకొనియుండిన చీకటితొలఁగిపోయినది; పసిమిగల ఉద్యానవనములలోనుండు పోకచెట్ల లేతమట్టలనడుమ చీల్చుకొని వెడలిన పుంబాళలు వాసనగొట్టగా ఆపరిమళమును ప్రాతఃకాలమారుతము విశేషముగాతీసుకొనివచ్చుచున్నది. కాబట్టి తేజఃప్రచురమైన శ్రీచక్రాయుధమును సుందరముగాను విశాలముగానుఉండు శ్రీహస్తమందు ధరించుకొని శ్రీరంగక్షేత్రమందు వేంచేసియుండు ఓస్వామీ! నీదివ్య పాదములసేవను మేమనుభవించుటకై నీవు దివ్య నాగపర్యఙ్కమునుండి లేచి దాసభూతులమైన మామీద కటాక్షమునుంచికైఙ్కర్యవృత్తియందు నియమించి అనుగ్రహింపవలెను.

సావిత్రైర్ద్యుతిజాలకైః పరివృతందిఙ్మండలంతత్క్షణాన్నక్షత్రాణి నభాంతికాంతిసహితాన్యబ్జోఽపిశీతాంశుమాన్ । సౌభాత్యద్యతమోనిరస్తమభవచ్చాక్రీడవాటీలసత్పూగానోకహకణ్ఠసంభవగళద్భృఙ్గోచరాజ్జాలకాత్ । ౫ । గంధోవాతితతఃప్రగేశిశిరయుఙ్మందానిలశ్చంచలః సంచారంకురుతేశతారకసదృశస్ఫారత్ప్రభాభాసురం । చక్రంసుందరపాణిపంకజలలేబిభ్రత్సమాధీశభో రఙ్గాధ్యక్షకృపానిధే శయనాదుత్థాయరక్షస్వనః ॥౬॥

మేట్రిళ మేదికళ్ తళై విడుమాయర్ కళ్ వేయ్ జ్కుళలోశై యుంవిడై మణికుఱలు
ఈట్టియవిశై తిశై పరన్దనవయలుళ్ ఇరిన్దనశురుంబినమిలంగైయర్ కులత్తై
వాట్టియవరిశిలై వానవరేఱే మామునివేళ్వియై కాత్తవబిరత
మాట్టియవడుతిఱలయోత్తియెమ్మరశే యరఙ్గత్తమ్మా పళ్ళియెழுన్దరుళాయే ౪

మేట్రిళ మేతికళ్ - గొప్పవైన మహిషములు [బాల]కులు
తళై విడుమాయర్ కళ్ - బంధములనువదలు గోపా[లకులు]
వేయ్ జ్కుళలోశైయుం - ఊదు వేణు నాదమును
విడై మణిక్కురలుం - వృషభములకంఠములయం[దుండు] ఘంటాధ్వనులును
ఈట్టియవిశై - యివిఅంతయు చేరినశబ్దము
తిశై పరన్దన - దిక్కులంతయు వ్యాపించినవి
వయలుళ్ - పొలములయందుండు పుష్పముల[యందు]
ఇరిన్దన - చెదరిపోయెను
శురుంబినం - తుమ్మెదలగుంపులు
ఇలఙ్గైయర్ కులత్తై - లంకయందుండు రాక్ష[స]ులవంశమును
వాట్టియవరిశిలై - నిశ్శేషముగా నాశము జేసిన శ్రీశార్ఙ్గాయుధముగల
వానవరేఱే - బ్రహ్మాదులకు నుస్వామియైనవాడవు
మామునివేళ్వియై - విశ్వామిత్రునియజ్ఞమును
కాత్తు - రక్షించి
అవబిరతం - దీక్షాంతస్నానమును
ఆట్టియ - చేయించిన
అడుతిఱల్ - శత్రునాశకసామర్థ్యముగల
అయోత్తియెమ్మరశే - అయోధ్యానాయకుడైన మాస్వామియైన
అరంగత్తమ్మా - శ్రీరంగనాథస్వామీ
పళ్ళియెழுన్దు - నాగపర్యఙ్కమువిడిచి
అరుళాయే - కృపజేయుము.

సర్వలోకరక్షకుడైన ఓస్వామీ! ఆశ్రితుడైన నావిన్నపమును ఆలకింపవలయు; గొప్పశరీరముగలిగి బలముగలిగిన బాలమహిషీగణముల బంధములను గోపాలకులు వదలించి వెంబడించి పోవుచుండునప్పుడు వారు ఊదునట్టి వేణునాదమును వృషభముల కంఠమందుకట్టియుండు గంటలశబ్దమును ఎల్లదిక్కులయందును వ్యాపించియున్నదిగద, పొలములమధ్యమందుండు పుష్పసమూహముల మకరందమును కడుపారపానముజేసి తుమ్మెదలు ఝుంకారముజేయుచున్నవై చెదరిపోయినవి; గనుక దేవరవారికి తిరువారాధనకాలము ప్రాప్తమాయెను, పూర్వమందు లంకాపట్టణమున నివసించిన రాక్షసులవంశమును నిర్మూలముగ నాశముజేసిన శ్రీశార్ఙ్గాయుధమును దివ్యహస్తమందు ధరించినవాడై బ్రహ్మాదిదేవతులకు అధిపతియై వెలయుచున్న ఓస్వామీ! విశ్వామిత్రునిజన్నమును మన్ననతోగాచి వారికి అవభృథస్నానమును గావించి శత్రువులనుజయించునట్టి పరాక్రమముగల అయోధ్యాధిపుడై రామచంద్రుడని పేరుగొన్న ఉభయవిభూతినాయకుడైన శ్రీరంగనాథా నీవు శేషపర్యఙ్కమునువిడిచి మమ్ము వీక్షించి దాసభూతులమైన మేము జేయు కైంకర్యమును అంగీకరించవలయు.

పీనప్రోద్ధతబాలకాసరవధూరుస్ముచ్యపశ్చాద్వ్రజద్గోపానాం మురళీరవశ్చ వృషభగ్రైవేయఘంటాధ్వనిః । వ్యాప్తస్సర్వదిగంతరాళమభితః కేదారపుష్పౌఘతో రోలంబాః ప్రవికీర్య యాన్తి సహసా ఝంకారశబ్దాన్వితాః ॥ ౭ ॥ లంకాకోణపవంశనాశకధనుర్బాణస్వసన్నమర్త్యాధిప ప్రీత్యాలంభసపర్యకౌశికమఖం నిర్వర్త్య తద్యోగినః । దీక్షాంతాప్లవకారకారిదశనాఽయోధ్యాపురీనాయక రఙ్గాధ్యక్ష కృపానిధే ఽఖిలశయనాదుత్థాయ రక్షస్వనః ॥ ౮ ॥

పులంబినపుట్కళుంపూంపొళ్ళిల్ కళిన్వా యోపాయిట్రుక్కంగుల్ పుగుందతుపు
కలందతుకుణతిశైక్కణ్ కడలరవం కళివణ్డుమిళ్ర్రియకలంబకంపునైన్ద లరి
అలంగలంతొడైయల్ కొండడియిణై పణివాన్ అమరర్ కళ్ పుకుందనరాతలిలమ్మా
ఇలజ్జైయర్ కోన్ వళ్ళిపాడు శెయ్కోయి లెంబెరుమాన్ పళ్ళియెళ్ళుందరుళాయే ౪

పులంబిన - ధ్వని జేసెను
పుట్కళుం-పక్షులు [యందున్న
పూంపొళ్ళిల్ కళిన్వాయ్ - పూచిన తోటల
పోయిట్రుక్కంగుల్ - రాత్రితొలఁగిపోయెను
పుకుందతుపులరి-ప్రాతఃకాలము ప్రారంభించెను
కలందతుకుణతిశై-వ్యాపించెను, తూర్పుదిక్కున
కనైకడలరవం - ఘనమైనసముద్రఘోషము
కళివణ్డు - మధుపానముచేమదించినతుమ్మెదలు
మిళ్ర్రియ - ఝుంకరించుచున్న
కలంబకం - నానావిధపుష్పములచేత
పునైన్ద - కట్టబడిన
అలజ్గల్ - కదలుచున్న
అంతొడైయల్ కొండు-సుందరమైన పుష్పమా
లికలను పట్టుకొని [కు
అడియిణై పణివాన్-స్వామివారి పాదసేవకొఱ
అమరర్ కళ్ - బ్రహ్మాదిదేవతులు
పుకుందనర్ - ప్రవేశించియున్నారు
ఆతలిలమ్మా - అందువల్లఓస్వామి
ఇలజ్జైయర్ కోన్-లంకానాథుడగు విభీషణుఁడు
వళ్ళిపాడు శెయ్కోయిల్ - కైంకర్యము జేయుచు
న్న దివ్యదేశమైన శ్రీరంగమునకు
ఎంబెరుమాన్ - నాయకుఁడైన ఓస్వామి
పళ్ళియెళ్ళుందు - శేషపర్యజ్కమునువిడిచి
అరుళాయే - కృపఁజేయవలయు.

ఆశ్రితపరాధీనుఁడైన ఓస్వామీ! దాసభూతులమైన మాయొక్క ప్రార్థనను చిత్తగింపవలయు; ప్రాతఃకాలమును సూచించు పుష్పతోటలయందుండు పక్షులు అంతటను అఱచుచున్నవి. లోకమంతయు నిండియుండు గాఢాంధకారము తొలఁగి పోయెను; తిరువారాధనమునకు యోగ్యమగు ప్రభాతకాలము ప్రాప్తమాయెను, తూర్పుదిక్కునఅగుపడు స్వాభావికముగ మొఱబెట్టుచుండు సముద్రఘోషము జగమంతయువ్యాపించినది. మధుపానముచే మత్తమగుతుమ్మెదలు ఝుంకారముచేయుచున్న నానావిధపుష్పములచేకట్టబడిన దివ్యపరిమళయుక్తమగుమాలికలను తమ హస్తములందుపట్టుకొని బ్రహ్మాదిదేవతులు దేవరవారిపాదసేవకుగాను దివ్యసన్నిధానమందు నిరీక్షించుచున్నారు గనుక సర్వస్వామ్యపరుఁడైన ఓస్వామీ! లంకాధిపతియైన శ్రీవిభీషణునిచే కైంకర్యమునుపొందియుండు శ్రీరంగమునవిజయముచేసియుండుస్వామీ! నాగపర్యజ్కమునువిడిచి కృపచేమమ్ముకటాక్షించి మేముచేయు కైంకర్యమును అంగీకరింపవలయు.

పుష్పాఢ్యోపవనేశకున్తనివహాస్సంరావమాకుర్వతే । యాతం నైశతమః ప్రభాతసమయశ్చావిర్బభూవాధునా ॥ పారావారరవోఽపి పూర్వకకుభివ్యాప్తస్సమన్తాద్ధ్రుతం । షట్పాదామధుపానలోలుపతయా భ్రామ్యన్తిగాయన్తిచ ॥ నానాపుష్పనిబద్ధలోలవిలసత్స్రగ్జాలమావృత్యతే। దేవాశ్చాయయురత్రతన్మమవిభో లఙ్కాధినాథాత్కృతాం ॥ అర్చాం ప్రాప్యవిచిత్రరత్నఖచితే హర్మ్యేశయానాద్యభో । రఙ్గాధ్యక్షకృపానిధేఽద్యశయనాదుత్థాయరక్ష స్వనః ॥౧౦॥

ఇరవియర్ మణినెడుం తేరొడుమివరో ఇఱైయవర్ పదినొరువిడైయరుమివరో
మరువియమయిలినన అఱుముకనివనో మరుతరుంవశుక్కళుం వందువందీండి
పురవియోడాడలుంపాడలుం తేరుం కుమరదండంపుకుందీండియవెళ్ళ
మరువరైయనైయనిన్కోయిల్ మున్నివరో అరంగత్తమ్మాపళ్ళియెళుందరుళాయే ౬

ఇరవియర్ - ద్వాదశాదిత్యులు
మణినెడుం తేరొడుం - సుందరమై పొడవైనరథములతోడను
ఇఱైయవర్ - లోకనిర్వాహకులైన
పదినొరువిడైయరుంఇవరో - ఏకాదశరుద్రులు
మరువియ - ఎడతెగకఎక్కియుండు
మయిలినన్ - మయూరవాహనముగల
అఱుముకనివనో - ఈషణ్ముఖుఁడును
మరుతరుం - నలువదితొమ్మిదిమరుద్గణమును
వశుక్కళుం - అష్టవసువులును
వందువందీండి - వచ్చివచ్చిదగ్గరించి
పురవియోడు - గుఱ్ఱములతోడను
ఆడలుంపాడలుం - నృత్యగీతాదులు
తేరుంకుమరదండం - రథములు,కుమారసైన్యము
పుకుందీండియ - ప్రవేశించినిలిచియున్న
వెళ్ళం - గొప్పగుంపు
అరువరై అనైయ - మేరువునకుసరిపోలిన
నిన్కోయిల్ - దేవరవారిసన్నిధియొక్క
మున్నివరో - ముందునిలచియున్నారు
అరంగత్తమ్మా - శ్రీరంగనాథస్వామి
పళ్ళిఎழுందు - నాగశయనమునువిడిచి
అరుళాయే - కృపచేకటాక్షించుము.

ఓపరాత్పరుఁడైనస్వామీ! దేవరవారిసన్నిధిలో వినయపూర్వకముగ విజ్ఞాపనము చేసుకొనియెద. ఆలకింపవలయు, సుందరమగు గొప్పరథములుగల ద్వాదశాదిత్యులును,లోకనిర్వాహకులగుఏకాదశరుద్రులును,ఎడతెగకయెక్కినమయూరవాహనముగల కుమారస్వామియును,నలువదితొమ్మిదిసంఖ్యగల మరుద్గణమును,అష్టవసువులును, వీరందఱును సపరివారముగ త్వరలో వచ్చి చేరినారు. ఇదిగాక వీరితో వచ్చిన గుఱ్ఱములును రథములును, నృత్తగీతాదులతో కూడిన కుమారస్వామియొక్క నిబిడమగు సైన్యమును, మహామేరువునకు సరిబోలిన దేవరవారి సన్నిధిముందట ప్రథమ వీక్షణమునకుగాను గుంపుగుంపుగ నిలచియుండినందున శ్రీరంగక్షేత్రమునందు యోగనిద్రజేయుచున్న ఓరంగనాథా! నాగపర్యఙ్కమును విడచి లేచి వీరందఱిని కటాక్షింపవలయు.

రత్నస్యూతరథైర్యుతాశ్చరవయోరుద్రాస్తథైకాదశ । ప్రాప్తాస్సన్తతవాహనాయితశిఖీ షడ్వక్త్రకోప్యాగతః ॥ లోకత్రాణవిచక్షణాశ్చమరుతస్సర్వేవసూనాంగణో౽। ప్యేతైర్యత్స్వగణైస్తథాపరిజనైస్తూర్యత్రికంకుర్వతే॥౧౧॥కౌమారంబలమప్యుపేత్యసరథంప్యూహీకృతంతిష్ఠతి, త్వద్భృత్రాజసువర్ణశైలతులిత ప్రోత్తుంగశృంగస్యతే ॥ హర్మ్యస్యోత్తమభర్మకర్మరచితస్యాగ్రే నిరీక్షస్థితాః । రఙ్గాధ్యక్షకృపానిధే౽హిశయనాదుత్థాయరక్షస్వనః ॥౧౨॥

అందరత్తమరర్ కళ్ కూట్టంగళివైయో అరుంతవమునివరుమరుతరుమివరో।
ఇందిరనానైయుంతానుంవందివనో యెంబెరుమానున్ కోయిలిన్ వాశల్
శుందరర్ నెరుక్కవిచ్చాదరర్ నూక్క ఇయక్కరుంమయఙ్గినర్ తిరువడిత్తొழువాన్।
అందరంపారిడమిల్లైమత్తిదువో వరంగత్తమ్మాపళ్ళియెழుందరుళాయే॥ ౯।

అందరత్తమరర్ గళ్ - అండాంతర్వర్తులైన దేవతులు
కూట్టంగళివైయో - వీరిపరివారములు
అరుంతవమునివరుం - అద్భుతతపోనిష్ఠులైన సనకాదిమునులు
మరుతరుమివరో - దేవతలగుంపు
ఇందిరనానైయుం - ఐరావతమును
తానుం - ఇంద్రుఁడును
వన్దివనో - వచ్చేటగాక
ఎంబెరుమాన్ - మాకుస్వామియైన
న్ కోయిలిన్ వాశల్ - దేవరవారిసన్నిధివాకిట
శుందరర్ నెరుక్క - గంధర్వులునుగ్గుచేనుండ
విచ్చాతరర్ నూక్క - విద్యాధరులు తోయగా
ఇయక్కరుం - యక్షులు
మయఙ్గినర్ - స్తబ్ధులైనిలిచినారు
తిరువడిత్తొழువాన్ - దేవరవారిపాదసేవకు
అందరం పార్ - ఆకాశభూములయందు
ఇడమిల్లై - స్థళములేకయున్నది
మత్తిదువో - మఱియునిచ్చేట
అరంగత్తమ్మా - ఓరంగనాథా
పళ్ళియెழుందు - నాగతల్పమునువిడిచిలేచి
అరుళాయే - కృపజేయుము.

శ్రీవత్సాంకుఁడైన ఓస్వామీ! దాసభూతుఁడైన నామనవి ఆలకింపవలయు, మాకు స్వామియైన దేవరవారి సన్నిధివాకిట త్రిలోకాధిపుఁడైన ఇంద్రుఁడు, వానికి వాహనమైన ఐరావతము నిలచియుండుటగాక, అండాంతర్వర్తులైన దేవతాసమూహము, వారివారిపరివారములు, అపూర్వతపోనిష్ఠులైన సనకాదిమహామునులు, మరుద్గణములు, మీసేవకుగాను కాచుకొనియున్నారు. ఈసంఘమునందు గంధర్వులు తోయుచు చొరఁబడుచుండగా, విద్యాధరులకు అవకాశము లేనందున వారినిబదులుగ తోయుచున్నారు. యక్షులు వీరినిచూచి స్తబ్ధులై నిలచియున్నారు; దేవరవారి విశ్వరూప సేవను విలోకించి దివ్యశ్రీపాదార్చనగావించి మంగళాశాసనముఁజేయవలెనను కుతూహలముచే ఒకరిమీదనొకరుచొరఁబడి ఆకాశభూమ్యంతరాళములయందు ఎచ్చటనుకొంచెమైనననవకాశము లేక నిలచియున్నారు; గాన శ్రీరంగక్షేత్రమునందు నాగపర్యఙ్కమున శయనించియుండు ఓస్వామి! తాముపానుపువిడిచి లేచి ఆశ్రితులైన వారికి దర్శనమిచ్చి కృపఁజేయవలయు.

అండాన్తర్గతదేవతాగణయుతా హ్యేతేమహాతాపసాః। శక్రస్స్వయమతజ్జేనమరుతాం సంఘేనచాగాద్ద్రుతం॥ అస్మన్నాయకయుష్మదీయసదన ద్వారేతువిద్యాధరాః। సంక్షుభ్యాయ గన్ధర్వాగణశ్శోమిళంతిసహసా యక్షాశ్చనిశ్చేష్టితాస్తిమంగళరవాస్తేగానవిద్యారతాః॥ ౧౩ ॥ రోధోంతఃకుహరంప్రపూరితమభూత్తాః। త్వత్పాదాబ్జసమర్చనాయమిళితైస్తైస్తైశ్చపూర్వోదితైః॥ రోధోంతఃకుహరం ప్రపూరితమభూన్నాస్త్యంతరన్త్రతఖో। రఙ్గాధ్యక్షకృపానిధేఽహిశయనాదుత్థాయరక్షస్వనః॥౧౪॥

వంబవిళ్గ్ వానవర్ వాయుఱై వ్వళ్గ మానిదికపిలై మోఱ్కణ్ణాడిముదలా!
ఎంబెరుమాన్ పడిమైక్కలంకాణ్డర్ కేర్పనవాయినకొండునన్మునివర్
తుంబురునారదర్ పుహుందనరివరో తోన్జినిరవియుమ్తులంగొళిపరప్పి
అంబరతల త్తినిన్ఱకల్కిన్ఱతిరుళ్ పోయ్ అరంగ త్తమ్మా పళ్ళియెళ్ళుందరుళాయే. ౧౦

వంబవిళ్గ - నవీనపరిమళముగల	తుంబురునారదర్ - తుంబురులు నారదులు
వానవర్ - దేవతలు	పుహుందనర్ ఇవరో - ప్రవేశించి ఇచ్చేటనిలిచినారు
వాయుఱై - గజికకసువు	తోన్జినన్ ఇరవియుం - ఉదయించెను సూర్యుడు
వళ్గ - సమర్పించుటకై	తులంగొళిపరప్పి - అధికమైన తేజస్సును విస్తరించి
మానిది - శ్లాఘ్యముగు శంఖాదినిధులును	అంబరతలత్తిల్ నిన్ఱు - అంతరిక్షమునుండి
ఒణ్కణ్ణాడిముతలా - మణిదర్పణము మొదలైనవి	అకల్కిన్ఱతు - తొలగుచున్నది
ఎంబెరుమాన్ - సర్వస్వామియైన నీవు	ఇరుళ్ పోయ్ - అంధకారము వెలువడి
పడిమైక్కలం - ఉపకరణములన్నియు	అరంగత్తమ్మా - ఓ శ్రీరంగనాథా
కాణ్డర్కు - దర్శించి అనుగ్రహించుటకు	పళ్ళియెళ్ళుందు - నాగశయనమును వదలి
ఏర్పనవాయిన - తగినటువంటి	అరుళాయే - కృపజేయుము.
కొండునన్మునివర్ - తీసుకొనివచ్చిన గొప్పమునులు	

సర్వరక్షకుండైన ఓస్వామీ! నా ప్రార్థనను చెవిగొనుము, దేవరవారి ఆరాధన యోగ్యమగు ప్రాతఃకాలము సన్నిహితమాయెను; తమకుగాను సమర్పించుటకు నూతనపరిమళముగల గజికకసవులును శ్లాఘ్యమైన శంఖాది నిధులును వీటిని తీసుకొని సర్వస్వామియైన మీను ప్రభాతసేవకుగాను కపిలవర్ణగోవులు, నిర్మలమగు మణిదర్పణములు, మొదలగు సర్వోపకరణములను సిద్ధపఱచుకొని దేవతలు, అనన్యప్రయోజకులైన మహామునులును, దివ్యగానము చేయు తుంబురుని ఇదిగోలును, సమయనిరీక్షణము చేయుచు కాచియున్నారు; వీరుగాక సహస్రకిరణములుగల సూర్యుడును తన దివ్యతేజస్సును భువనమంతయు వ్యాపింపజేయుచు వెలుగుచున్నాడు. అంధకారమంతయు తొలగిపోయెను; గనుక ఓ శ్రీరంగనాయకా దేవరవారు నాగపర్యఙ్కమును విడిచి మేల్కొని, తెచ్చియుండు ఈపదార్థములనీక్షించి దాసభూతులమైన మమ్ము కృపచే అజ్ఞానాంధకారమునుండి తొలగించవలయునని ప్రార్థించుచున్నారము.

దేవైర్నవ్యాసుగన్ధబంధురలసద్దూర్వాఙ్కురాసోన్మలా। న్యస్యత్వత్పాదసమర్పణాయసుతాతా నంగీకురుష్వాధునా॥ పద్మాదీంశ్చనిధీన్ప్రశస్తకపిలాం గాంచాహరస్మంగళా। మాదర్శాదిక ముత్రసిద్ధముభవ త్స్వామిన్ జగన్నాయక ॥ ౧౫ ॥ వీక్షస్వాఖిలమీక్షణీయమథతే వాచంయమాశ్చాపరే। న్నేతౌతుంబురునారదావవిశతాం భానుఃప్రకీర్యప్రభాః॥ ఆవిర్భావము గాద్దివో విగళితం గాఢంతమోమండలం। రఙ్గాధ్యక్షకృపానిదేహి శయనా దుత్థాయరక్షస్వనః॥౧౬॥

ఏదమిల్ తణ్ణుమైయెక్కమత్తళి యాళ్ కుళల్ ముళవమోడిశై తిశై కెళుమి।
కీదంగళ్ పాడినర్ కిన్నరర్ కరుడర్ కళ్ కందరువరుమివర్ కంగులుమెల్లాం।
మాదవర్ వానవర్ శారణరియక్కర్ శిత్తరుమయఙ్గినర్ తిరువడిత్తొళువాన్।
ఆదలిలవర్కు నాళోలక్కమరుళ అరంగత్తమ్మా పళ్ళియెళుందరుళాయే॥ ౧౧॥

ఏదమిల్ తణ్ణుమై - నిర్దోషమైనతప్పెట
యెక్కం మత్తళి- ఏకతంత్రీవాద్యము,మృదంగము
యాళ్కుళల్ - ఒకవిధమైనవీణ, పిల్లగ్రోవి
ముళవమోడు - ఈవాద్యములతోచేరిన
ఇశై - గానమును
తిశై కెళుమి - దిక్కులంతయువ్యాపించేనట్లు
కీదంగళ్ పాడినర్ - గీతాలాపముఁజేయుచున్న
కిన్నరర్ కరుడర్ కళ్ - కిన్నరులు గరుడులు
కందరువరుం ఇవర్ - ఈగంధర్వులే మొదలుగా
కంగులుంఎల్లాం-రాత్రివేళయందును [తె]గలవారలు
మాదవర్ - మహాతపస్వులైనఋషులు
వానవర్ - వేల్పులును
శారణర్ - చారణులును
ఇయక్కర్ - యక్షులును
శిత్తరుం - సిద్ధులును
మయఙ్గినర్ - తాఱుమారైనిలచినారు [ను]
తిరువడిత్తొళువాన్ - దేవరవారిపాదసేవకుగా
ఆదలిల్ అవర్కు - గనుకవారికి
నాళ్ ఓలక్కం అరుళ - నేడుకొలువునకుగాను
అరంగత్తమ్మా - శ్రీరంగధామా
పళ్ళిఎళుందు - పడకవిడిచిలేచి
అరుళాయే - కృపఁజేయుము.

లోకములకంతయు కర్తయగు ఓస్వామీ! దేవరవారిసన్నిధానమందు విన్నవించెద, కృపచే ఆలకింపవలయు, దేవరవారు యోగనిద్రనుండి మేల్కొను వేళ మంగళశబ్దములను మీశ్రోత్రములువినవలయు గనుక నిర్దోషమగు తప్పెట ఏకతంత్రీవాద్యము మృదంగము వీణ వేణు వీటిశబ్దములతోకూడిన గీతధ్వని దిక్కులంతయువ్యాపించేరీతిగ మంగళగానముతోపాడుచున్న కిన్నరులు, గరుడులు, గంధర్వులు, రాత్రికాలమందుతపస్సుచేయు ఋషులును, చారణులును, యక్షులును, సిద్ధులును, వీరందఱును దేవరవారిపాదసేవకుగాను త్వరగొని నిలచియున్నారు. గనుక శ్రీరంగ దివ్యక్షేత్రమందు నాగపర్యఙ్కముపై శయనించియుండు ఓజగదీశా! నేటి దినంబున కొలువుకూటముజేసి వారందఱకును దర్శనమిచ్చుటకై మేల్కొని దాస వర్గమునకు కైంకర్యవృత్తినినియమించి ఆకైంకర్యమును అంగీకరింపవలయు.

నిస్సామ్యాఃపటహానిరర్గళరవా స్తాశ్చైకతంత్ర్యోల్లస । చ్ఛబ్దోద్బోధకరామృదఙ్గతతయస్సారంగవేణ్వాదయః॥ ఉద్ఘోషాన్రచయంతి తైస్సహయుతా గీతిర్దిగన్తంగతా। గీతానాలపతీహ కిన్నరగణో గన్ధర్వబృందంచతత్ ॥౧౨॥ నక్తంచాపితపోయుతామునివరా దేవాస్సయక్షాస్తథా । సిద్ధాశ్చారణసంయుతాశ్రమజుష స్త్వత్పాదసేవాకృతే ॥ తస్మాదద్యభవాన్కరోతుకరుణా మాస్థానగోష్ఠీముఖే । రఙ్గాధ్యక్షకృపానిధే శయనా దుత్థాయరక్షస్వనః॥౧౩॥

కడిమలర్క్కమలంగళ్ మలర్న్దనవినైయో కదిరవన్ కనైకడల్ ముళైత్తననివనో
తుడియిడైయార్ శురికుఴల్ పిఴిందుతఱి తుకిలుడుత్తేఱినర్ శూఴ్పునలరంగా
తొడైయొత్తతుళబముంకూడైయుంపొలిన్దుతోన్ఱియతోళ్ తొండరడిప్పొడియెన్నుం
అడియనై యళియనెన్ఱరుళియున్నడియార్ క్కాట్పడుత్తాయ్ పళ్ళియెఴుందరుళాయే॥

కడిమలర్క్కమలంగళ్ - పరిమళముగలకమలములు	తొడైయొత్తతుళబముం - కట్టిన తులసి మాలిక
మలర్న్దనవినైయో - ఇవివికసించినవి	కూడైయుంపొలిన్దు - బుట్టతోచేరిన
కదిరవన్ - సూర్యుడు	తోన్ఱియతోళ్ - కనుబడుభుజముగల
కనైకడల్ - మిక్కిలిశబ్దముగలసముద్రమునుండి	తొండరడిప్పొడియెన్నుం - తొండరడిప్పొడియని పేరుగల
ముళైత్తనన్ ఇవనో - ఆవిర్భవించెను	
తుడియిడైయార్ - కృశమధ్యదేశముగలస్త్రీలు	అడియనై - దాసుడైననన్ను
శురికుఴల్ - కుటిలచికురములను	అళియన్ ఎన్ఱరుళి - అనాథుడనికృపఁజేసి
పిఴిందుదఱి - పిండివిదిలించి	ఉన్నడియార్క్కు - నీదాసులకు
తుకిలుడుత్తు - వారివారివస్త్రములను ధరించి	ఆళ్పడుత్తాయ్ - దాసునిగాఁజేయుము
ఏఱినర్ - గట్టునుఎక్కిరి	పళ్ళియెఴుందు - నాగశయనమువిడిచిమేల్కొని
శూఴ్పునల్ అరంగా - కావేరిచేపరివేష్టితమగు శ్రీరంగాధ్యక్షుఁడా	అరుళాయే - కృపఁజేయుము.

మహాపుణ్యనదియైన కావేరిచేపరివేష్టితమైన శ్రీరంగక్షేత్రమందు విజయము చేసియుండు ఓ జగత్పతీ! నాప్రార్థనను వినుము. దివ్యపరిమళభరిత కమలములు వికసించినవి; ఈ కమలమిత్రుఁడైన సూర్యుఁడు ఘోషించుచున్న సముద్రమునుండి వెడలియున్నాఁడు, తనుమధ్యలైన స్త్రీలు స్నానముజేసి తమ కుటిలకుంతళములను పిండుకొని విదిలించి వలువలనుగట్టుకొని గట్టెక్కిరి. ఈలాగు ప్రభాతసూచకమైన కార్యములు అంతటవ్యాపించియున్నవి గనుక కట్టినతులసీమాలికచే ప్రకాశించు పుష్పబుట్టచే అలంకృతభుజముగల తొండరడిప్పొడియని పిలవబడు నీదాసుఁడైన నన్ను అనాథుఁడనితలచి నీదాసులకుదాసునిగాచేయవలయు. ఇందుకుగాను నాగ పర్యంకమువిడిచి లేచి కృపచే కటాక్షింపుము.

ఆమోదావహపఙ్కజాతనివహా న్యాసన్వికాసన్గతా । న్యర్కశ్చాప్యతి ఘోరగర్జనవత స్సింధోర్బహిర్నిర్గతః । తన్వ్యస్సూక్ష్మవలగ్నవక్రచికురా స్స్నాత్వాకచాన్విధ్యచో । ద్ధూత్వాచేలయుతాయయుర్భ్రమియుతైస్సహ్యాద్రికన్యాజలైః ॥ ౧౯ ॥ వీతేరఙ్గపురేస్థితాఖిలపతే త్వాశస్య మాల్యైర్యుతాం । రమ్యాం పుష్పపుటీంభుజే ప్రకలితం భక్తాఙ్ఘ్రిరేణ్వాహ్వయం ॥ దాసంనిర్గతికంస మీక్ష్యభవతో దాసానుదాసంకృథాః । రఙ్గాధ్యక్షకృపానిధే ఉహిశయనాదుత్థాయరక్షస్వనః । ౨౦ ।